ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 02.07.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలో జపాన్ ప్రధాన మంత్రి సనాయ్ తకైచీతో వార్షిక శిఖరాగ్ర స్థాయి చర్చలు జరుపుతారు.
2. జనాభా మార్పులపై ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ తమ సిఫార్సులను వీలైనంత త్వరగా సమర్పించాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశించారు.
3. వెనిజులాలో వరుస భూకంపాల వల్ల మరణించిన వారి సంఖ్య 2 వేల 295కు చేరిందని, 11 వేల మందికి పైగా గాయపడ్డారని ఆ దేశ జాతీయ అసెంబ్లీ అధ్యక్షుడు జార్జ్ రోడ్రిగ్జ్ తెలిపారు.
4. చెస్టర్-లీ-స్ట్రీట్‌లో రాత్రి భారత్ - ఇంగ్లాండ్ మధ్య జరగాల్సిన మొదటి టీ20 మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది.

---------------------------

**JAPAN PM VISIT**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలో జపాన్ ప్రధాన మంత్రి సనాయ్ తకైచీతో వార్షిక శిఖరాగ్ర స్థాయి చర్చలు జరుపుతారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సహకారానికి సంబంధించిన అన్ని అంశాలను పరస్పరం ఆసక్తి ఉన్న ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపై అభిప్రాయాలు పంచుకుంటారు. మోదీ, తకైచీ మధ్య చర్చల అనంతరం పలు అవగాహనా ఒప్పందాలు కుదిరే అవకాశం ఉందని భావిస్తున్నారు. జపాన్ ప్రధాన మంత్రి మూడు రోజుల పర్యటన నిమిత్తం నిన్న సాయంత్రం న్యూఢిల్లీ చేరుకున్నారు. తకైచీ భారత్ లో మొదటిసారి అధికారిక పర్యటన జరుపుతున్నారు. భారత్-జపాన్ మధ్య ఉన్న ప్రత్యేక వ్యూహాత్మక, గ్లోబల్ భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఈ పర్యటన ఒక ముఖ్యమైన అడుగు అని

విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇరు దేశాల సంబంధాలలో ఆర్థిక భద్రత ఒక కీలకమైన అంశంగా ఉందని ఆకాశవాణి ప్రతినిధి తెలియజేశారు.

**NSD**

---------------------------

**SHAH- HIGH LEVEL COMMITTEE**

జనాభా మార్పులపై ఏర్పాటైన ఉన్నతస్థాయి కమిటీ తమ సిఫార్సులను వీలైనంత త్వరగా సమర్పించాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశించారు. అక్రమ వలసల వల్ల జరుగుతున్న జనాభా మార్పులను అధ్యయనం చేసే ఈ కమిటీకి రిటైర్డ్ జస్టిస్ ప్రకాష్ ప్రభాకర్ నౌలేకర్ చైర్మన్‌గా ఉన్నారు. క్షేత్రస్థాయి పరిశీలన కోసం వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో పర్యటించి, అధికారులతో సంప్రదింపులు జరుపుతామని కమిటీ హోంమంత్రికి వివరించింది. ఇందుకోసం ముందస్తుగా ఒక ప్రత్యేక ప్రశ్నావళిని కూడా సిద్ధం చేసింది. ఈ వ్యూహాన్ని అభినందించిన అమిత్ షా, కమిటీ పర్యటనలకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను అందించాల్సిందిగా కేంద్ర హోం శాఖ కార్యదర్శిని ఆదేశించారు.

**NSD**

---------------------------

**MEA MOBILITY FORUM**

విదేశాంగ మంత్రిత్వ శాఖ న్యూఢిల్లీలో నిర్వహించిన రెండు రోజుల హ్యూమన్ రీసోర్స్ మొబిలిటీ ఫోరమ్ సదస్సు నిన్న ముగిసింది. ఈ ఫోరమ్‌ను విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ప్రారంభించారు. ప్రపంచ శ్రామిక శక్తిని బలోపేతం చేయడానికి, చట్టబద్ధమైన వలసలను ప్రోత్సహించడానికి, సంబంధిత మంత్రిత్వ శాఖలు, విదేశీ ప్రభుత్వాలు, విదేశీ యజమానులు, రిక్రూటింగ్ ఏజెంట్లతో చర్చల కోసం ఒక ఉమ్మడి వేదికను అందిస్తూ మంత్రిత్వ శాఖ నిర్వహించిన మొదటి ఫోరమ్ ఇది. ఈ సదస్సు సందర్భంగా భారత్ - డెన్మార్క్, జర్మనీ, ఇటలీ, జపాన్, రష్యాతో నిర్దిష్ట అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా

మాట్లాడుతూ డాక్టర్ జైశంకర్ ... చట్టబద్ధమైన వలసలను బలోపేతం చేయడానికి, దోపిడీ పద్ధతులను నిర్మూలించడానికి, ప్రపంచ సమాజం ఉమ్మడి బాధ్యత కలిగి ఉండాలని అన్నారు.

**NSD**

---------------------------

**SONOWAL- SHIP RECYCLING**

భారతీయ ఓడల రీసైక్లింగ్ యార్డులను EU షిప్ రీసైక్లింగ్ నిబంధనల పరిధిలోకి చేర్చే ప్రక్రియను వేగవంతం చేయడానికి భారత్, యూరోపియన్ యూనియన్ కలిసి పనిచేస్తున్నాయని ఓడరేవులు, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ తెలిపారు. ఎలాంటి అడ్డంకులు లేని సమన్వయం కోసం ఒక ప్రణాళికపై చర్చించామని ఆయన తెలిపారు. స్థిరమైన ప్రపంచ ప్రమాణాలు, విస్తృత భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పంద లక్ష్యాలకు తాము కట్టుబడి ఉన్నట్లు వారు పునరుద్ఘాటించారు.

**NSD**

---------------------------

**GOYAL - AP MOLLER**

ఓడల నిర్మాణం, కంటైనర్ల తయారీ ద్వారా దేశంలోని సముద్రయాన రంగాన్ని మరింత బలోపేతం చేయవచ్చని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. ఏ.పి. మోలర్ - మార్స్క్ గ్రూప్ అసెట్ స్ట్రాటజీ అధిపతి - అహ్మద్ హసన్ - పీయూష్ గోయల్ మధ్య నిన్న జరిగిన సమావేశంలో భారతదేశ సముద్రయాన రంగాన్ని బలోపేతం చేయడంపై చర్చించారు. పరిశ్రమల మధ్య మరింత పటిష్టమైన సహకారం ద్వారా గ్లోబల్ మెరిటైమ్ లాజిస్టిక్స్ హబ్‌గా భారత్ పోటీతత్వాన్ని పెంపొందించడంపై కూడా తాము అభిప్రాయాలను పంచుకున్నట్లు గోయల్ తెలిపారు.

**NSD**

---------------------------

**VENEZUELA EARTHQUAKE - DEATH TOLL**

వెనిజులాలో వరుస భూకంపాల వల్ల మరణించిన వారి సంఖ్య 2 వేల 295కు చేరిందని, 11 వేల మందికి పైగా గాయపడ్డారని ఆ దేశ జాతీయ అసెంబ్లీ అధ్యక్షుడు జార్జ్ రోడ్రిగ్జ్ తెలిపారు. అలాగే దాదాపు 13 వేల మంది నిరాశ్రయులయ్యారని పేర్కొన్నారు. దేశంలో అత్యంత శక్తివంతమైన భూకంపాలు సంభవించి ఏడు రోజులు గడుస్తున్నా, సహాయక చర్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. మరోవైపు, భూకంపాల వల్ల జరిగిన ప్రాణనష్టానికి దేశం తీవ్ర దిగ్భ్రాంతికి లోనైందని పేర్కొంటూ వెనిజులా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ ఏడు రోజుల పాటు సంతాప దినాలుగా ప్రకటించారు.

**NSD**

---------------------------

**REV CABINET BRIEFING**

ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌లలో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం కోసం రెండు భారీ రోడ్డు ప్రాజెక్టులకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. ఇందులో మొదటిది ఢిల్లీలోని ద్వారకా ఎక్స్ ప్రెస్‌వేను వసంత్ కుంజ్‌లోని నెల్సన్ మండేలా మార్గ్ తో అనుసంధానించే 6 లేన్ల రోడ్డు టన్నెల్ నిర్మాణం. 8.1 కిలోమీటర్ల పొడవుతో నిర్మించబోయే ఈ ప్రాజెక్ట్ అంచనా వ్యయం 6 వేల 969 కోట్ల రూపాయలకు పగా ఉంది. ఈ ప్రాజెక్ట్ వల్ల పశ్చిమ, దక్షిణ ఢిల్లీ మధ్య ప్రయాణం మరింత వేగవంతం కానుంది. దీంతో పాటు ఎయిమ్స్, మహిపాల్‌పూర్ మధ్య ఎలివేటెడ్ కారిడార్‌ను కూడా NHAI ప్రతిపాదిస్తోంది. ఈ ఢిల్లీ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 7.54 లక్షల మందికి ప్రత్యక్షంగా, 9 లక్షల 80 వేల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది.

**BYTE- ASHWINI VAISHNAW**

అలాగే, ఉత్తరప్రదేశ్‌లోని జాతీయ రహదారి-34 లో భాగంగా 117.7 కిలో మీటర్ల పొడవైన కాన్పూర్-కబ్రాయ్ సెక్షన్‌ను నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్ట్ అంచనా వ్యయం 7 వేల 145 కోట్ల రూపాయలు. ఇది కాన్పూర్, కబ్రాయ్ మధ్య హై-స్పీడ్ రవాణాను అందించడమే కాకుండా, మధ్యప్రదేశ్‌లోని సాగర్, భోపాల్ వంటి నగరాలకు కనెక్టివిటీని పెంచుతుంది.

**BYTE- ASHWINI VAISHNAW**

**NSD**

---------------------------

**REV. T20 CRICKET - IND VS ENG**

పురుషుల క్రికెట్‌లో చెస్టర్-లీ-స్ట్రీట్‌లో రాత్రి భారత్ - ఇంగ్లాండ్ మధ్య జరగాల్సిన మొదటి టీ20 మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. దీంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్ ప్రస్తుతం 0-0తో సమంగా ఉంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 189 పరుగులు చేసింది. వర్షం కారణంగా మ్యాచ్ నిలిచిపోవడంతో ఆతిథ్య ఇంగ్లాండ్ జట్టుకు రెండో ఇన్నింగ్స్ లో బ్యాటింగ్ చేసే అవకాశం లభించలేదు. ఇరు జట్లు శనివారం మాంచెస్టర్‌లో జరిగే రెండో టీ20 మ్యాచ్‌లో తలపడనుండగా, మూడో మ్యాచ్ ఈ నెల 7న నాటింగ్‌హామ్‌లో జరుగుతుంది. బ్రిస్టల్, సౌతాంప్టన్ లో చివరి రెండు టీ20 మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ టీ20 సిరీస్ ఈనెల 11తో ముగుస్తుంది. దీని తర్వాత, భారత్, ఇంగ్లాండ్ జట్లు మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో తలపడుతాయి.

**NSD**

---------------------------

**IMD DAY –WEATHER**

రాబోయే రెండు రోజుల్లో నైరుతి రుతుపవనాలు ఢిల్లీ, హర్యానా, చండీగఢ్ , పంజాబ్ ప్రాంతాలకు విస్తరించే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. అలాగే రానున్న రెండు రోజుల్లో ఉత్తరప్రదేశ్, బీహార్, ఉత్తరాఖండ్, ఒడిశా, విదర్భ ప్రాంతాలలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఆయా రాష్ట్రాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

**NSD**

---------------------------

**TRIPTI::JAIRAJ** **MP-I**
**02.07.2026**
**JAPAN PM VISIT**

Prime Minister Narendra Modi will hold Annual Summit level Talks with his Japanese counterpart Sanae Takaichi in New Delhi today. The Summit will provide an opportunity for both sides to review and strengthen the full spectrum of bilateral cooperation as well as exchange views on

regional and global issues of mutual interest. Several MoUs are expected to be exchanged following the talks between Prime Minister Modi and Prime Minister Takaichi.

The Japanese Prime Minister arrived in New Delhi last evening on a three day visit to India. This is the first official visit of Prime Minister Takaichi to India. External Affairs Ministry said, the visit marks an important step in taking forward the Special Strategic and Global Partnership between India and Japan. Our Correspondent reports that Economic Security has emerged as a key pillar of the relationship.

**[V/C - ENG SUPARNA / HIN SAKLEN]**

***"During the 1st Economic Security Dialogue held in Tokyo in November 2024, the two sides identified five sectors as priority sectors for strategic collaboration. These are semiconductors, critical minerals, pharmaceuticals, clean energy and information and communication technology. The India-Japan relationship is marked by frequent high-level political engagement. Most recently, Prime Minister Narendra Modi interacted with the Japanese Prime Minister during the G7 Summit in France. The two leaders had earlier met on the sidelines of the G20 Summit in Johannesburg in November last year. The Annual Summit remains the flagship platform driving the strategic agenda of the partnership. An Action Plan for Japan-India Human Resource Exchange and Cooperation was launched during the Annual Summit in 2025, which envisages two-way exchange of five lakh personnel in 5 years, including 50 thousand skilled and semi-skilled personnel from India to Japan. Apart from annual summits, high-level exchanges and meetings regularly take place at Foreign Minister, Defense Minister, NSA, Foreign Secretary and other levels. SUPARNA SAIKIA, AKASHVANI NEWS, DELHI."***

**CB/SUPARNA/0430**

**SHAH- HIGH LEVEL COMMITTEE**

Union Home Minister Amit Shah has asked the High-Level Committee on Demographic Changes to submit its recommendations at the earliest. Mr Shah gave the direction during a meeting with the Committee in New Delhi. The Committee informed the Home Minister that they will visit

various States and Union Territories to obtain first-hand information on demographic changes and interact with the various administrations. They will also hold consultations with central government ministries to gather feedback on issues related to demographic changes.

The Committee informed the Home Minister that a detailed questionnaire has been prepared to seek relevant information from States and Union Territories in advance, making its field visits more meaningful and interactive. Appreciating the Committee's strategy, Mr Shah directed the Union Home Secretary to provide all possible assistance for its day-to-day functioning as well as during its visits to States and Union Territories.

Prime Minister Narendra Modi had announced the High-powered Demography Mission on 15th August last year. The Government constituted the High-Level Committee to study demographic changes arising from illegal immigration and other abnormal reasons, analyse their causes, and recommend appropriate policy, legislative, and administrative measures. Retired Justice Prakash Prabhakar Naolekar Is the Chairman of the Committee.

**REV CABINET BRIEFING**

The Government today approved the construction of 6 Lane Road Tunnel For NH-148AE connecting Dwarka Expressway with Nelson Mandela Marg, Vasant Kunj in Delhi. Briefing media in New Delhi today, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said that The 8.1km project will be developed with a total capital cost of over 6 thousand 969 crore rupees. He said that the project will provide faster connectivity between West and South Delhi connecting Urban Extension Road 2/Dwarka Expressway with Vasant Kunj in South Delhi. Mr vaihsnaw informed that an elevated road of 1.8 km is also proposed along the Nelson Mandela Marg to mitigate congestion at this intersection. He said that National Highways Authority of India is also proposing Elevated Corridor between AIIMS and Mahipalpur. He said that the project will generate close to 7.54 lakh person-days of direct employment and 9.80 lakh person-days of indirect employment.

**BYTE- ASHWINI VAISHNAW**

Mr Vaishnaw said that the government has also approved the construction of the 117.7 km 4/6 lane access controlled Kanpur-Kabrai section of NH-34 in Uttar Pradesh. The project has an estimated total

capital cost of 7 thousand 145 crore rupees. The Minister said that the project will provide seamless, high-speed connectivity between Kanpur and Kabrai, while strengthening onward connectivity to Sagar, Bhopal and other parts of Madhya Pradesh. He highlighted that the project will also provide strategic connectivity with NH-34, NH-35, the Bundelkhand Expressway, Kanpur Ring Road, and State Highways SH-46, SH-91, SH-10B and SH-42, thereby strengthening integration with the regional highway network. Designed for operating speeds of 80 to 100 kmph, the corridor will reduce travel time between Kanpur and Kabrai from 3.5 hours to 1.5 hours. Mr Vaishnaw said that the project will generate close to 1.2 Crore person-days of direct employment and indirect employment.

**BYTE- ASHWINI VAISHNAW**

**CHIRAG NP-II**
**01.07.2026**

**REV. T20 CRICKET - IND VS ENG**

**In Men's Cricket, the first T20 International between India and England was abandoned due to rain in Chester-le-Street today. The five-match series now stands level at 0-0. Opting to bat first, India scored 189 for 7 in stipulated 20 overs, with skipper Shreyas Iyer scoring highest 68 runs off 47 balls. Opening batter Abhishek Sharma also scored 59 runs, while Shivam Dubey remained not out at 42 runs. For England, Saqib Mahmood bagged 3 wickets. However, hosts England didn't get the opportunity to bat in the second innings as rain paused the match.**

Both the teams will now face each other in second T20 in Manchester on Saturday, while the third match will be played in Nottingham on 7th of July. Bristol and Southampton will host the final two matches of the T20 series, which concludes on 11th of July.

Following this, India will face England in a three-match ODI series.

**CHIRAG/NET/0101 HRS**

**CHIRAG NP-II**
**01.06.2026**

**VENEZUELA EARTHQUAKE - DEATH TOLL**

Venezuela's National Assembly President Jorge Rodriguez today said that the death toll after back-to-back earthquakes has risen to 2,295, and more than 11,000 people were injured. He further said that almost 13,000 people had been left homeless. The rescue operation is still underway, seven days after the country was hit by most powerful quakes in over a century.

Meanwhile, Venezuela's interim President Delcy Rodriguez today declared seven days of mourning, saying that the country is heartbroken by the loss of life caused by the devastating earthquakes.

Earlier, on 25th of June, two back-to-back powerful earthquakes of magnitude 7.2 and 7.5 hit the South American nation. Multiple structures collapsed in Caracas following the strong shocks, which were felt across a large part of Venezuelan territory.

**CHIRAG/NET/0106 HRS**

**CHIRAG NP-I**
**01.07.2026**
**MEA MOBILITY FORUM**

The two-day Human Resource Mobility Forum organised by Ministry of External Affairs in New Delhi concluded in New Delhi today. The Forum was inaugurated by External Affairs Minister Dr. S. Jaishankar yesterday. This was the first such Forum organised by the Ministry providing a common platform to relevant Ministries, foreign Governments, foreign employers and recruiting agents for in-depth interactions to strengthen global workforce and promote legal mobility. Five Country Sessions of Denmark, Germany, Italy, Japan, and Russia with whom India has signed specific MoU/Partnership on mobility were held during the Forum. These sessions facilitated meaningful interactions between the participants on safe and legal mobility ecosystem and opportunities for Indian workforce.

In his keynote address yesterday, Dr Jaishankar highlighted the collective responsibility of the global community to strengthen legal mobility and eradicate exploitative practices. He noted the potential of such Forum in strengthening partnerships to shape the future of global talent mobility. He commended the eMigrate V2.0 portal, which is facilitating safe, legal and orderly mobility.

**SUPARNA/2214 HRS**

**CHIRAG NP-I**

**01.07.2026**

**GOYAL - AP MOLLER**

Union Commerce and Industry Minister Piyush Goyal today discussed strengthening India's maritime sector during his meeting with Head of Asset Strategy at A.P. Moller - Maersk Group, Ahmed Hassan. In a social media post, Mr Goyal said that country's maritime sector can be bolstered through investments in shipbuilding, container manufacturing, ship repair, and ship recycling. Mr Goyal said that he also exchanged views on enhancing India's competitiveness as a global maritime and logistics hub through deeper industry collaboration.

**SUPARNA/RISHU/2212 HRS**

**GAURAV EP-I 01-06-2026**

**SONOWAL- SHIP RECYCLING**

Minister for Ports, Shipping and Waterways Sarbananda Sonowal has said that India and the European Union are working to expedite the inclusion of Indian ship recycling yards under the EU Ship Recycling Regulation. In a social media post following his conversation with European Commissioner for Environment, Water Resilience and a Competitive Circular Economy, Jessika Roswall, Mr. Sonowal shared that the two sides discussed a roadmap for seamless coordination. He said they also reaffirmed their commitment to sustainable global standards and the broader India-EU Free Trade Agreement goals. Highlighting India's leadership in green maritime practices, the Minister said the country is currently the world's largest ship recycling nation. He added that, backed by an eight-billion-dollar financial commitment to shipbuilding and ship recycling, India aims to recycle around 16 thousand ships over the next decade.

**<><>SUPARNA/ISHANI/2001 HRS**

**IMD DAY -WEATHER**

The India Meteorological Department (IMD) has said that the southwest monsoon is likely to advance over Delhi, Haryana, Chandigarh and Punjab during the next two days. The IMD has also issued an orange colour warning for heavy to very heavy rainfall conditions over Uttar

Pradesh, Bihar, Uttarakhand, Odisha and Vidarbha during the next two days. Similar conditions are also expected over the parts of Chhattisgarh, Coastal Karnataka, East Madhya Pradesh, Kerala and Mahe, Konkan and Goa, and South Interior Karnataka today. The Met Department has also predicted thunderstorm accompanied with lightning and gusty winds at isolated places over Delhi, Haryana, Punjab, Chandigarh, Himachal Pradesh, Andhra Pradesh, East Rajasthan, Gangetic West Bengal and Andaman and Nicobar Islands till tomorrow.